నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023 | MEDAK | పేజీలు PAGES : 12


### ఐటీ టవర్లు, డజన్ కాలుష్య రహిత పరిశ్రమలు తెస్తా..

### నిర్వాసిత గ్రామాల ప్రజల త్యాగం మరువలేనిది..

### వారికి మంచిచేయాలని నా మనసులో ఉన్నది.. తప్పక చేస్తా

- రాష్ట్రం సాధించేందుకు బలాన్నిచ్చిన గడ్డ సిద్దిపేట
- గజ్వేల్ నాగౌరవాన్ని పెంచి, ఈ స్థాయికి తెచ్చింది..
- తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలిగించుకున్నాం..
- మండుటెండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి..
- గజ్వేల్ అభివృద్ధిని ఇతర దేశాల వాళ్లు వచ్చి చూసిపోతున్నారు..
- గజ్వేల్ నియోజకవర్గంలో ఒకే విడతలో దళితబంధు..
- దళితబంధుతో దళిత వాడల్లో దరిద్రాన్ని తొలిగిస్తా..
- మల్లన్నసాగర్ టూరిస్టు స్పాట్ చేసుకుందాం..

- గజ్వేల్ రింగురోడ్డు చూస్తుంటే ఆశ్చర్యమేసింది..
- తెలంగాణ ఆశ, శ్వాసగా బతుకుతున్నా..
- మూడోసారి ఆశీర్వదించాలి..
- గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

# గజ్వేల్ గడ్డను మరువను

## తెలంగాణను తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యేను చేసిన గడ్డ గజ్వేల్






గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన ప్రజలు

**ఆనాడు సిద్దిపేట గడ్డ..** ఈనాడు గజ్వేల్ గడ్డ తనకు అండగా నిలిచి ఇంతవాడిని చేసిందని, ఈ గడ్డను మరువలేనని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో అశేష జనాన్ని ఉద్దేశించి సీఎం ప్రసగించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా గజ్వేల్ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషిచేశానని, ఇంకా చేసుకుందామన్నారు. రైలు వస్తదని ఇక్కడి ప్రజలు అనుకోలేదని, తెచ్చుకున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఒకే విడత అన్ని కుటుంబాలకు దళితబంధును అమలు చేసి దళితవాడల నుంచి దరిద్రాన్ని పీకి అవతల పారేద్దామని పిలుపునిచ్చారు. గజ్వేల్ మోడల్ అభివృద్ధిని చూడడానికి ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసి వెళ్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో సాగు,తాగునీటి సమస్య శాశ్వతంగా తీర్చుకున్నట్లు తెలిపారు. పవిత్రంగా భావించే గోదావరి జలాలు తెచ్చుకుని తాగుతున్నాయని, మన పొలాల్లో పారేది గోదావరి జలమే అని సీఎం కేసీఆర్ చెప్పారు. మీ ఆశీర్వాదంతో పదేండ్లుగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నానని, మరోసారి దీవించాలని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు.

–సిద్దిపేట, నవంబర్ 28(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

-లోపలి పేజీల్లో..

# బీజేపోళ్లు.. నయా పైసా పనిచేయలే..



చేగుంట రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే చేగుంటకు డిగ్రీ కళాశాల, స్టేడియం, రైల్వేబ్రిడ్జి తెస్తాం..
- ప్రభాకరన్నను గెలిపించుకుంటేనే చేగుంట అభివృద్ధి
- గృహలక్ష్మి పథకంలో అందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం
- పైసలకు ఆశపడి ఓటు అమ్ముకుంటే నష్టపోతాం..
- కేసీఆర్ చేతిలోనే రాష్ట్రం సురక్షితం
- కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఉచిత కేసీఆర్ బీమా
- చేగుంట రోడ్‌షోలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- భారీగా హాజరైన జనం.. గులాబీమయంగా మారిన చేగుంట
- మాయమాటలకు మోసపోయి గోసపడొద్దు

12



చేగుంట రోడ్‌షోకు హాజరైన ప్రజలు